97)కాంభోజి

ప॥ చెల్లనెక్కి కొంటివిగా జీవుడ యీబలుకోటా। బల్లిదుడ నీకు నేడు పట్టమాయ గోటా॥

చ॥ తొమ్మిదిగవనులైన దొడ్డతోలు గోటా। కొమ్మలచవులమూలకొత్తళాలకోటా।
వమ్ములేనిమెడవంపువంకదారకోటా। పమ్మి పగవారినెల్లా పట్టుకొన్న కోటా॥

చ॥ తలవాకిలిదంతపుతలపులకోటా। తలిరుజేతుల పెద్దదంతెనాలకోటా।
వెలియాసలనేదండువిడిసినకోటా। గులుగై యింద్రియములు కొల్లగొన్న కోటా॥

చ॥ నడచప్పరములనేనలువైనకోటా। జడిసినచెవుల మించుసవరణకోటా।
పడనిపాట్ల బడి ఫలియించె గోటా। యెడమిచ్చి శ్రీవేంకటేశు డేలె గోటా॥